**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 20.05.2017.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" ఉత్తర్వులు</u>

ది.21.05.2017న విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక, మాచవరం, పటమట మరియు పెనమలూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 6 కేంద్రాలలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి) మద్రాసు వారి ఆధ్వర్యంలో జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జె.ఈ.ఈ అడ్వాన్స్-2017) కు సంబందించిన పరిక్షలు పేపర్-1 ఉదయం 09.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంట వరకు, పేపర్-2 మద్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల పరీక్షలు జరుగనున్నాయి.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద <u>***ది.21.05.2017న "144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్ '***</u> అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --